M. R. Ry.,

Reg. No. M. 2580.
సం॥రం చందా రు. 4-0-0 లు.

జమీన్ రైతు

నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము ౧ | ఆదివారము | 15-6-1930 | నెల్లూరు. | సంచిక ౧౩

ప్రభుత్వవిధానము-ఒక ఆంగ్లయువతి నిరసనము.

రుమీంనియూరు న్యూసపరాజు.

నిర్బంధ విధానము—ఒక ఆంగ్లయువతి నిరసనము.

హైందవపుత్రికే పంపోదించుచుండ బొంబాయిలో సాంఘిక సేవాపరతంత్రురాలు, బొంబాయి కార్పొరేషను నామనేటెడ్ సభ్యురాలు మిస్. ఇడ్డుడీకీ సక్ అనునామె ప్రభుత్వనిర్బంధ విధానముపట్ల అసమ్మతిని వెలుపుటకుగా సభ్యత్వమును వదలుకొనినది. మొన్న జర్మనీన చివరావళిలో తన కొనసాగుచున్న కొంతకాలపు హింసాపరిశీమును నిరాకరించుచు ప్రభుత్వమువారి "శిక్షాపాలిసీ" విధానమును నిరసించుచు త్యాగపత్రమును పంపినది.

మిడ్నపూరులో పోలీసుకాల్పులు.

మిడ్నపూరునందు 1500 మంది ఉప్పును తయారుచేయుచుండ ఒకచోట సమావేశము కాగా పోలీసువారు కాల్పులు జరిపిరి. వారు పోసిందున రుపా కుల్ (?) 17మందికి గాయములు తగిలినవి. తరువాత అల్లరి ప్రారంభమైనది. ఇద్దరు సబ్ ఇన్ స్పెక్టర్లు గాయపడినట్లు తెలియుచున్నది.

గొప్ప జైలకు తోడేలు ప్రతినిధి!

శిస్తు రివిషను ఒసంగు అధికారము జమీందారు ఇష్టానుసారముగ నుండవలయునను వేంకటగిరి కుమారరాజాగారికి మరల ఓటు ఒసంగెదరా?

జమీందారుల ప్రవృత్తి గలిగినవారు ఇంకనూ నిషిద్ధులు.

సగము జమీందారులై, జమీందారుల సహాయమును నమ్మి, జమీందారులకు సహాయము జేయువారు మొదటికే మోసము దెచ్చువారు!

పులిధర్మశాస్త్రము వ్రాసిన జింకలన్నీ తనకు ఆహారము కావలయునసదా!

ఇద్దరినిరక్షించిన ఆంగ్లయువతి.

ఇంగ్లండులో యీస్టుబోరన్ తీరమున ఇద్దరు హైందవవిద్యార్థులు సముద్రములో మునుగుచుండ ఒకడు లోపలికి కొట్టుకొనిపోగా రెండవ విద్యార్థి అతనిని రక్షించబోయి అలసి మునిగిపోవుచుండినారు. ఇంతలో అపరిచిత ఒకఆంగ్లబాలికవచ్చి ఇద్దరిని రక్షించినది. కానీ వారిద్దరికి సత్కరింపబోవ్వులో పరోపకారి ఆమె ఎవరికో పరుగెత్తిపోయినది.

న్యాయమూర్తి ఎడ్డిగారి రాజీనామా.

మదరాసు హైకోర్టు న్యాయమూర్తులలో నొకరగు ఎడ్డిగారు తమపదవికి అనారోగ్యకారణములచే త్యాగపత్రమొసంగినట్లు తెలియుచున్నది.

జనాభా లెక్కలు.

రాబోవు జనాభాలెక్కలను 1931 సం॥ ఫిబ్రవరి తే 26వ రాత్రి ఇండియా ప్రభుత్వమువారు నిర్ణయించిరి. కానీ, బర్మాయందు 24 తేదీ జరిగినది. జె. హెచ్. హాటన్ గారు దీనికి కమీషనరుగా నియమింపబడిరి.

పికెటర్ల అరెస్టు.

కలకత్తాలో 25 మంది వాలెంటీర్లు విదేశ వస్త్ర ... పికెటింగుచేయుచుండ అరెస్టు చేయ...

... చేయుచున్నవారి సినిమాలను ... స్త్రీ వాలెంటీర్లు ... చేయుటచే ఎవరును పోలేదు! వారితో ... మగ వాలెంటీర్లను అరెస్టు ...

రుమేనియా రాజు కెరోలు మరల రాజగుట

కొన్ని సం||ల క్రింద కెరోలు రాజకుమారుడు లుపెస్కూ అను ఆమె వలపులోబడి దేశమును వదలిపెట్టి పోయాడు. అంత అతని కుమారుడు మైకేలు రాజుగా చేయబడినాడు. ఇప్పుడు కెరోలు లుపెస్కూను వదలి రుమేనియా చేరినాడు. దేశమంతటను అఖండ స్వాగతము జరిగినది. ప్రజాసభలోని సభ్యులు 500 మందిలో ఒక్కరు దప్ప అందరూ ఇతనిని రాజుగా ఎన్నుకొనిరి. భార్య హెలనామహారాణి ఇతనితో కలిసియుండుటకు నిరాకరించినది. క్రొత్త మంత్రివర్గము ఏర్పడినది. కెరోలు రాకకు కారణభూతుడుగా నుండిన రాజా సోదరుడు ప్రధానమంత్రి ముఖ్య సహాయులు మైకేలు యువరాజు ఏడ్పులమధ్య తల్లిదగ్గరనుండి రాజభవనమునకు గొనిపోబడినాడు.

ఆయుర్వేద సమ్మేళనము. ప్రదర్శనము.

గూడూరులో యీనెల తే 21 జరుగును.

ఆరోగ్యము దైవప్రసాదము. మానవ జన్మహక్కు. కానియిప్పుడట్టి యారోగ్యభాగ్యమేయింటను గానరాక ఏదో యొక రోగముచే కృశించుచున్నారు. మరియు దేశమున అసంఖ్యాకమైన రోగములు ప్రబలినవి.

స్త్రీలలో పూర్ణవంధ్యత్వము, గర్భపతనము, వికలాంగశిశుజననము, ఆర్తవదోషములు, గర్భజరోగములు, దినాభివృద్ధి యగుచున్నవి. దాంపత్యానురాగము నాశనమగుచున్నది. ఇక నిరపరాధులైన బిడ్డలగతి చెప్పనలవిగాదు. జీవితాంత్యములు వరకు గ్రుడ్డివారుగను, కుంటివారుగను, ఉన్మాదులుగను, మందమతులుగను, బాధపడుచున్నారు. ఇట్లు క్రమేణ ప్రజాభివృద్ధిని క్షీణింపజేసి వీర్యము, ధైర్యము, దృఢత్వముల జెరచి హైనుదవహించిన రోగములు దుఃఖముల పాలుజేయుచున్నవి.

ఇట్టిహృదయ విదారితమగు దృశ్యములకేమికారణము? మానవస్వయం కృతాపరాధముచేగాని పిత్రార్జితముగగాని సంభవించిన సుఖరోగములే మూలకారణములు. ఈసుఖరోగముల చేయు ఘోరములు ప్రజలకు బొత్తుగదెలియదు. ప్రథమ చిహ్నములు దాగినతోడనే రోగములుకుదిరినవని భ్రమయుచు చిట్టచివరకు రాబోవు కఠిన వ్యాధుల నెఱుగక తమ బారికి పడ్డవారికి పంచిపెట్టుచున్నారు. ఘోర సంసర్గికమునుండి ప్రజలను తప్పించుట ప్రతి హైందవునికిని విధి. గనుక నెల్లూరి మండల అనుభవముగల ఆయుర్వేద వైద్యులు ఒకసంఘము నేర్పరచి ప్రజలను శీఘ్రముగ సుఖరోగముల బాధలనుంచి తప్పించ యత్నించి "సుఖరోగోత్పాతములను" అర్థికముమీద చిత్రించి పై జూన్ నెల 21–22 తేదులలో గూడూరులో జరుగనున్న సభాసందర్భమున మాజిక్ లాంటర్ సహాయమున ప్రదర్శించెదరు.

జననావయముల రోగములను గురించి మేము చేసిన పరిశోధన ఫలితముల ప్రజలకు విశదీకరించి, నచ్చజెప్పి, వారిని సన్మార్గ ప్రవర్తనులుగ చేయలేక పోయినను రోగముల బారినుండి తప్పక విముక్తుల జేయగలమని మాదృఢనమ్మకము. చాలాకష్టములకోర్చి మాశక్తికి తగినట్లు ప్రదర్శనమునకు గావలసిన కొంత పరికరముల సేకరించితిమి. యదార్థ సౌఖ్యదాయకమగు మాకార్యక్రమమును నిర్విఘ్నముగను శీఘ్రముగను కొనసాగుటకు చాలినంతధనము లేదు. ఈవిజ్ఞానమును గూర్చి ప్రతివారికిని బోధపడునట్లు ప్రచారముచేయవలసిన బాధ్యత కనిపెట్టుకొని యున్నది. కావున మా వైద్యముకు ప్రథమ సోపానమైన యారోగ్యమును కాపాడెడి యుద్యమమునకు మీరెల్లరు దోడ్పడి యథాశక్తిక లోటులేకుండ ధనసహాయముచేయ ప్రార్థితులు.

ధనసహాయముచేసెడి దాతలు పోకల శేషయ్యనాయుడు వారిపేర పంపవలయునని కోరుచున్నాము. ఈసభకు బెజవాడరామచంద్రారెడ్డి.గారు అగ్రాసనాధిపతిగను, పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డిగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగను వరింపబడిరి.

పోకల శేషయ్యనాయుడు,
సెక్రెటరి, గూడూరు.

"మామూళ్ల" మీద బ్రతికే ఉద్యోగగణము.

వేంకటగిరి సంస్థానపు సామ్రాజ్యప్రియత్వము.

వేంకటగిరిసంస్థానంవారి ఉద్యోగస్థుల నిరంకుశచర్యలు. వారికుండు అధికారములు. వారిప్రకల్పములు క్లుప్తముగా ఇందు వ్రాయబడుచున్నవి.

తాలూకా తహసీలుదార్లు–రైతుభారము.

వీరికి నెలకు రు. 30 మొ. రు. 40—0—0 లవరకు జీతములు. ఆజీతములయినా ప్రతినెలకు ఇవ్వరు యీ తాలూకాలో పనిచేసిన 3 నెలలజీతములు యివ్వటనుంచి మరియొక తాలూకాకు మార్చిన మూడుమాసములకు యిస్తరో యివ్వరో ఖండితముగా చెప్పడమునకు వీలులేదు. అందులో కొంత జుల్మానాల క్రింద మినహాయించబడును. వీరిఖర్చులు వీరికుటుంబ పోషణ రైతులమీద ఆధారపడియుండుటచే వీరు యీస్వల్పజీతములకు కుదురుకొనుటకు కారణమైనది. జీతములు యిచ్చినను యివ్వకయుండినను సంస్థానంవారి ఉద్యోగస్థుడంటేచాలును. అందులో తహశీలుదారుడంటే యెక్కువ గౌరవము. గౌరవమునకు తగినట్లుజీతం యుండవద్దా! యీవుద్యోగంసంపాయించవలెనంటే యెందరినో ఆశ్రయించవలెను. తుదకు రు. 2—8—0 లు జీతం తీస్కునే దాస్సి శిఫార్సుగూడా పొందవలెను. యిట్లు నానావిధముల కష్టపడి యీతహశీలుదారు వుద్యోగం స్వీకరించుకుని తాలూకాలో అడుగుపెట్టునరికే వీరు ఇదివరకు పడినకష్టములు వగైరా యావత్తు మరచి, యిదే స్వర్గలోకంనుంచి అరుదెంచిన దైవస్వరూపులమని అహంభావమువహించి వేలసంఖ్య శిస్తుచెల్లించు యెంతటి గొప్పరైతువచ్చినా కూర్చోమని శలవివ్వరు. యిప్పటిరైతులు సంగతి తెల్సుకుని వారంతటనే వారు కూర్చుని మాట్లాడివస్తారు. యిట్లు తాలూకాపరిపాలన చేస్తూ గ్రామాదులమీద రయితుల తగరర్లు చెర్వులతనికీలు శిస్తువసూళ్ళు మొదలగునవి ఫయినల్ చేయవలయుననే నెపముతో తాలూకానుంచి గ్రామాదులు సంచరించడం ప్రారంభంఅవుతుంది. బయలుదేరడం వేలు నెలకుతీస్కునే ఆఫీసర్లకంటే హెచ్చుగాజబర్దస్తీహడావిడిగా 1 బండి వంటవాడు మసాల్చీ యిద్దరునుమ స్తాలు 5 గురు జమానులు ముస్తీపుతో బయలుదేరి గ్రామాదులపైబడుతారు. వారిని విడిదికి తీసుకునివెళ్ళినవెంటనే

వాడు ప్రసన్నాసమును ఆరంభముచేసు తారు.

అక్కరకురాని తీపుమాటలు.

ఆ ప్రసన్నాసమేమనగా శ్రీ మహారాజాగారునూ కుమారరాజా గారునూ కౌండ్ ప్రిన్సిపాలుగారునూ దివాణజీగారునూ కలసి నన్ను పిలిపించి యాతాలూకా చాలా అబివరగా యున్నదనిన్ని మీరు మంచిస్థితికి తీసుక రావలయుననిన్ని మీవంటి తెలివికలిగిన వారు వమ్మకస్తులు యీ సంస్థానము లో మరియొకరు లేరనిన్నీ నాతో చెప్పగా నేను ఆతాలూకాకుపోయి పరిస్థితులు తెలుసుకొని యేనివయమును వ్రాశినా అప్పుడే విమర్శించి అజ్ఞటుగా ఆర్డరు ప్యాసు చేయవలసినది. న్యాయిరిక్తముగా చేసినయెడల ఆక్షణమే రాజీనామా యిస్తాను అని నేను చెప్పినందులకు సమ్మ తించినందున నేను యాతాలూకాకు రావడమైనది. నాకు స్వంతభూములలో 20 పుట్లు కోరువస్తుంది. 20 వేల రూపా యల దస్త్రంవున్నది. గౌరవమునకుగా యీ వుద్యోగానికివచ్చినాను. లేకున్న యీవుద్యోగం నాకు యెందుకు అని పార కాయలు వరుకుతాడు.

ఎద్దుయీనిందన్న గాటకట్టుంటారు రాజాగారు.

తాను యీగ్రామం వచ్చినందుకు కారణముగా గ్రామశిస్తునుబట్టి తనకు యిప్పించ వలసినదిగాకోరితే అబ్బా! యితను వగరివాడికి చాలినవాడుగాయు న్నాడు. యితనికి యివ్వనియెడల మన కాంపలుతీస్తాడు. కోర్టులకెక్కించుతాడు. ప్రైవాడు యేమిరా యీఅన్యాయము అని అడిగేవారుకారు. మనకు దిక్కు-లేదే యెద్దు యీనినదంటే గాటకట్టికసుపువేసి కాపాడమనేవారే మన రాజాగారు. యిక విధిలేదని గుటకలుమ్రింగుతూ కండ్ల నీరుతో అందరినీ బ్రతిమాలుకొని యెట్ల నో వారికట్నమును వారితోకూడా వచ్చి నవారికి సమర్పించుకొని మమ్మలను కాపాడుమువేముడా అని వారి గ్రామం లోనిలిచియుండు గంగమ్మను వెళ్ళసంపిన మోస్తరుగా వారిని గ్రామస్థులు సాగ నంపుదురు. యిట్లు యీ సంస్థానంలో వారి వుద్యోగస్థులనున్న భరింపరాని హెచ్చు శిస్తులున్నా భరించి యిలేని కోర్టువ్యవ హారములకుగాను యీ రైతులు దుర్భర దారిద్రులమై కష్టనష్టములు అనుభవించు చూ ఒకరోజు అయినా సంతోషముతో వుండుటకు వీలుగాక పడరాని యిపము లనుభవిస్తూ యుంటున్నారు.

చేనిగుంటగ్రామ దుర్వస్థ.

యిప్పుడు చేనిగుంట గ్రామస్థులు చాలా ఋణములపాలై కష్టములపడుచూ అప్పులోరామచంద్రాయనీ అల్లాడుచూ రోజూపస్తులుపడి తనవద్ద కూలికిజీవించు వానివద్దకుపోయి అప్పుతెమ్మనికాలం గడుపుచున్నారు. ప్రభుత్వమువారి గ్రా మాములలో భూమిలేనివాడు దారిద్ర వంతుడు. వెంకటగిరి సంస్థానములో రైతు యెంత భూమిగలవాడో అంతదారిద్ర మనుభవించుతున్నాడు. అది యెప్పటి నుంచి అని అడిగెదరేమో. కీర్తిశేషు లయిన మహారాజాగారి పాలనలో యిట్టి వుద్యోగస్థుల నిరంకుశచర్యలు అన్యా యములు దోపుడులు కనుపడలేదు. అయినందునను సర్వేచేయక ప్రతి రైతు వద్దనూ అధనముగా భూములు యుండి నందునను రైతు సంజాయిషీలు చెర్వుల దిప్పేట్లు చాలినంతవరకు వుంటున్నందున అప్పుడు రైతులు సుఖముగా వుంటా వుండినారు.

ప్రస్తుత వెంకటగిరి దుష్టపాలనము.

యిప్పుడన్ననో పై అనుకూల ములు బొత్తుగాలేక శిస్తులు అధనముగా సర్వేలో యిజాపాలువున్నవని తీసుకుంటా అనాధలగు యీ రైతులను కోర్టులకీడ్చి లేనిపోని దావాలుకల్పించి చెల్లించిన శిస్తులకున్నూ అనుభవంలోలేని భూము లకు శిస్తులుకట్టిన్నీ తీర్వజాస్తీలు విధిం చిన్నీ అక్రమములైన దావాలుచేసి యీ రైతులను చాలాపీడించి పిప్పిజేసి అధో గతిచేసినారు. యీ సంస్థానంవారు రయి తులులేనిరాజ్యం చేయవలయునని తలచి కాబోలు యీ ప్రకారం రైతులకు కీడు కలిగించుట.

చేనిగుంటగ్రామ రైతు.

టాలస్టాయి 'కౌంటు' బిరుదాగ్ర.

పీటర్ద్రిగ్రేటు రాజుగారి ఆగ్రహా పీ ఫలితము.

గాంధిమహాత్ముని అధ్యాత్మిక గురువు, రష్యా విప్లవబీజము, మహాగ్రంధ కర్త, ప్రవక్తయగు కౌంట్‌లియో టాల స్టాయి వంశీకులకు కౌంట్ బిరుదము సక్రమించిన విచిత్రగాథను బట్ట రమ్యమగు పత్రిక యిస్తు వ్రాయుమన్నది. కౌంట్ అనగా ఒక గొప్పపదవికి సమానము.

పహారావాని ప్రచండవిధేయత,

రష్యానుపాలించి 'అభివృద్ధికి దెచ్చిన పీటర్ద్రి గ్రేటు (మహోన్నతుడైన పీటరు,) అనుజారు (రష్యాదేశపు రాజు బిరుదము.) రాజ్యకాలమున రాజాంత పుర ద్వారముదగ్గరకు సంస్థానమునకు జెందిన ఒకానొకప్రభువు వేగముగావచ్చి లోపలికి పోవలయునన్నాడు.

"వీలుపడదనే దానికి విచా స్తున్నాను. 'చిన్నతండ్రి' ఎవరినీగాని లో పలికిరానీవద్దని నాతో స్వయంగా ఆజ్ఞ పించినాడు." అని వాకిటికావలివా చెప్పినాడు.

"నేను రాజకొమారుణ్ణి"

"పో నాదానికిడ్డం నిలువకుండా, నా పేరు టాలస్టాయి. నేను సైనికుణ్ణి. ఆజ్ఞ పాలించితీరుతా తెలిసిందా" అని పహారా వాడు గర్జించాడు.

రాజకొమారుడు కోపావేశంతో చేతనున్న గుఱ్ఱపుకొలతో కావలివాని బాదినాడు. వాని దుస్తులంతా నెత్తుట జోగినాయి.

"సరే నీయిష్టంవచ్చినట్లు కొట్టు కొనీ, నీవులోపలికి పోతేపు" అన్నాడు.

రాజకొమారుడు తిట్టుతూ ఇంకా కొట్టబోయ్యేసమయానికి ద్వారతెరిచింది. పీటరు మహారాజుగారు ప్రత్యక్షమైనాడు.

"యీ కల్లంతంతాఏంది" అన్నాడు.

సైనికుడు సెల్యూటుచేశాడు. రాజకొమారుడు అవనతదేహుడై కథ చెప్పినాడు.

జారుఅన్నాడు "ఇతడు నీవు నా ఆజ్ఞలపాలించినందులకు కొట్టినాడుకదూ! సరి. ఇదిగోనాకర్ర నీకసివీర్చుకో!"

సమానస్థునిగా జేయుట.

"మహాప్రభో యితడు సామాన్య సైనికుడు, ఇది తగదు" అన్నాడు రాజకొమారుడు.

"అయితే సరే వానిని నేను ఒక జనరల్ సైన్యాధిపతిగా చేసినా" అన్నాడు పీటరు.

"మీరింత నిక్కచ్చిగాఉండజనదు ప్రభో, నేను ప్రభువును అతడు కర్షకుడు" అని వేడుకొన్నాడు.

"అట్లయితే వానిని కౌంట్ చేసినా" అని అంటూ పహారావానితట్టు తిరిగి "యిప్పుడుగానీ, నీవమానుష్యుడిని కొట్టుతున్నావు! పడవలేకుండా క్రిందపడేటట్లుగా కొట్టు" అని ఆజ్ఞాపించినాడు.

సైనికుడు జారు ప్రచండాజ్ఞను పాలించినాడు. వారుక్షణమే యీ పహారావాడు కౌంటుగా నియమింపబడి సైన్యాధిపతిగా ప్రకటింపబడినాడు.

వానిసంతతివాడు మహర్షి ల్యూ యోటాల్‌స్టాయి యీ బిరుదమును వదలించుకొనుటకు తనశక్తులనన్నిటి వినియోగించినాడు.

వెంకటగిరి జమీందారి తాబేదార్లు ఎలక్షన్లలో జోక్యము.

రైతులకు కొట్లాట పెట్టుట.

గత నెల తే 26 దిన వెంకటగిరి తాలూకా బోర్డు యిలాకా అత్తివరం సర్కిలు నామినేషన్లు జరిగినవి. ఆదినం నలుగురు, 1. పాలచ్చూరు రాఘవరెడ్డిగారు, 2. కట్ట మీరాస్వామిరెడ్డిగారు, 3. గుజ్జనపూడి వెంకటసుబ్బయ్యగారు, 4. బద్దెపూడి చెంగారెడ్డిగార్లు నామినేషన్లు దాఖలుచేసిరి. తరువాత యిట్లు ఒక స్థానమునకు యిందరు పోటీచేసి ఒకరొకరు కలహములు పెంచుకొనుట యుక్తముకాదని వారుగ్రహించి 4గురు అభ్యర్థులున్ను ఒకచోట చేరి మాట్లాడుకొని ఒకరిని యేర్పాటుచేసుకొని తతిమ్మా ముగ్గురు మానుకొనవలసినదని వారిమిత్రులు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి వగయిరాలును మందలవుంచుకొని రాజీచేసుకుని వెడలిపోయిరి. యింతలో ఈ విషయము రాజాగారి పేష్కారుగారు తెలుసుకొని పై అభ్యర్థులలో నొకరగు పాలచ్చూరు రాఘవరెడ్డిగారిని యెంతమాత్రం రాజీకి ఒప్పుకొనకూడదనిన్ని వోట్లు తాను ప్రచారముచేసి యిప్పించెదననిన్ని పై రాజీ ప్రకారం అసలు అచ్చోట చేరవద్దనిన్ని యిట్లు లేనిపోనిమాటలు చెప్పి వారిని బలవంత పరచగా విధిలేక ఒప్పుకొనవలసి వచ్చెను. ఈపేష్కారు వెంకటగిరికివెళ్ళి రాజాగారి రెండవకుమారులతో లేనిపోనివి చెప్పిచెప్పించి వారిని జోక్యము కలిగించుకోవలసినదని వీరికి వారు ఉత్తర్వు ఇచ్చునట్లు చేసుకొని పై సర్కిలు గ్రామాదులకు వెళ్ళి పాలచ్చూరు రాఘవరెడ్డిగారికి ఖండితముగా ఓటు యివ్వవలసినదిగా రెండవ నాయనంగారు ఉత్తర్వుచేసినారని ప్రచారం చేస్తూయున్నారు. తతిమ్మా ముగ్గురు అభ్యర్థులు రాజీగా మాట్లాడుకొని పైముగ్గురులో గుజ్జనపూడి వెంకటసుబ్బానాయుడుగారిని ఉండవలసినట్లు కొందరు ఆసర్కిలులో (వున్నవారిని) రైతులను మందలవుంచుకొని తీర్మానించుకొని యున్నారు. వీరు ఆసర్కిలుకు సంబంధించినవారు రాజాగారి అభ్యర్థి అని పేష్కారు చెప్పి వారు నాయుడుపేట సర్కిలుకు సంబంధించినవారు షుమారు 60 సంవత్సరములకంటె యెక్కువ గలిగిన ముసలివారు పేష్కారువారు ప్రచారము జేస్తు కొందరిని బలవంతముకూడా జేసూయున్నారట కొందరిని నిర్బంధంజేస్తున్నారట గాన ఈవిషయము నిజముగా రాజాగారి రెండవ కుమారులకు తెలుసునో తెలియదో వారు నిజముగా రాఘవరెడ్డికి ప్రచారముచేయమని ఉత్తర్వు వీరికి ఇచ్చిరో లేదో భగవంతునకే యెరుక యిది నిజమైన ఎడల ఇంతకంటె ఓటర్లు ఓటర్ల లీస్టు నామినేషన్లు పుచ్చుకోవడం ఎలక్షన్ జరుగడం ఏమి అవసరంలేదు. వీరి యిష్టప్రకారం వీరి యిష్టమునచ్చినవారిని వీరో లేక వీరిపేష్కారో యెవరో ఒకరిని యేర్పాటు చేయవచ్చును. తాలూకా బోర్డు ఎలక్షన్ ఓటర్లకు 'యిష్టమువచ్చినవారిని యేర్పాటు చేసుకొనుటకుగదా వీరిట్లు నిన్నటికి అడ్డపడుట వీరి ప్రతిష్టకు భంగమనుటకు సందియములేదు. నిజముగా వీరికి యిందులో జోక్యమున్న యెడల యీ విషయములోనే పరియవసానమును బట్టి వీరే గ్రహింపగలుగుదురు. లేక వీరికి ఈవిషయము జోక్యము లేనియెడల తమకు యెంతమాత్రము లేదని ఓటర్లకు యీ పత్రికాముఖముననే ప్రకటించి ఇందుకు ప్రత్యేకముగా వీరిమీద రయితులకు కలిగిన అనుమానతను పోగొట్టుకొందురని కోరుచున్నాను. మరియు వీరికి జోక్యము లేనియెడల వెంటనే ముఖ్యమైన పెద్ద పెద్ద గ్రామములకు తమకు యిందులో సంబంధము లేదనిన్ని మీ యిచ్ఛవచ్చినరీతిగా మీరు చేసుకొందురని పత్రికమూలమున ప్రకటించుటయే గాక తగుమైన వారిని ఒకరిద్దరితో చెప్పి గ్రామాదులకు పంపుట చాలా మంచిది. వీరు జోక్యము నిజముగా కలిగించుకొన్నట్లైన యెడల యిది అధికార దుర్వినియోగమనుటకు సందియము లేదు. యింకా నిజానిజములు తెలియకున్నందున యిందును గురించి యింకా యెక్కువగా వ్రాయుట సమంజసము కాదు. వీరికి కేవలము తెలియకనే వీరి తాబేదార్లగు వచ్చిరాని అక్షరాలతో చేవ్రాలుచేయు అధికారి తనంతటతానే షుమారు 60, 70 సంవత్సరముల ముసలాయన రాగన్నకు తనంతట తానే జోక్యము కలిగించుకొన్నట్లయిన యీ విషయములో శ్రీ రాజాగారికిన్ని వారిపుత్రులకు యెంతటి అప్రతిష్టయో వారే గ్రహింపగలుగుదురు. రాగన్నగారు ఓడిపోవుటలో యెంతటి అగౌరవము రాగలదో వారే యోచించుకొందురుగాక. ఈ విషయములో రాజాగారి కుమారులకు జోక్యములేని యెడల వీరి తాబేదార్లు అందులో విద్యాజ్ఞానము అనుభవము యివి యెట్లున్నను వీరిపదవి మాత్రము వున్నతమైనదిగదా. వీరే యిటువంటి కార్యములకు పూనుకొనిన యెడల యింక వీరి తాబేదార్లు వూరకుందురా? యిందులో వీరి వుద్దేశ్యమేమి? రాజాగారికి చెడ్డపేరు తెచ్చుటయా? రైతులకు పరస్పర విరోధములు కలిగించుటయా? ఈ రెంటిలో ఒకటిగా వుండవలెను. రెండున్నూ సమానములు మధ్య యింతచేసిన వీరికేమాత్రము నష్టములేదని కాబోలు నిర్వాహశక్తిలేనివారు యిటువంటి పదవులు భరించలేరు. ఆకలుమాత్రము వీరికి యీవల ఖాళీ అయిన దివాన్‌గిరి యివ్వకపోయినచే అనిచాలా కొరతగా వున్నదట.

మొన్నకోటిరెడ్డి గారికి వీరికి యీవిషయము రాజాగారి పొరపాటు వలనంవలను రైతులు చాలాపరితపించు చున్నారు. శ్రీ రాజాగారికి యింకా రైతులలో వుండు పలుకుబడిని భంగము చేయుచున్నారనుటకు సందియము లేదు. గనుక వీరు యిప్పుడైనను నిజానిజములు తనంతట తానే యోచించి న్యాయాన్యాయములు గ్రహించి తాము అనవసర జోక్యము కలిగించుకొన్నందులకు తనజోక్యమును విరమించుకొని తనయందు రైతులకు గల దురభిమానములు మాపుకొని రైతుల ఐకమత్యమునకు అడ్డురాకుండుట యిప్పటికైనను మంచిది. అట్లుతాము జోక్యము కలిగించుకొనననీ విరమించుకో తలచిన యెడల తనంతటతాను అత్తివరం సర్కిలులోయున్నటువంటి ప్రతిగ్రామాధికారికిన్ని పైవిషయం తెల్పుతూ ఒక జాబు వెంటనేవ్రాసి వారివారిగ్రామములలో తండోరా వేయించమని తన సంబంధము వదలుకొనుచున్నానని యీపత్రికాముఖమునకూడా వెల్లడించి తన నిందను బాపుకొన కోరుచున్నాను. పత్రికలో ప్రకటించెదరో లేదో అని సందేహపడ నవసరము లేదు.

ఇట్లు,
ఒక విలేఖరి.

నెల్లూరు జిల్లా జమీందారి రైతుల మహాసభ.

ఆంధ్ర జమీందారీ రైతుల మహాసభ.

పైసభలు జూన్ నెల 21, 22 తేదులలో సూళ్లూరు పేటలో జరుగునని ప్రకటింప బడియుండెను. ప్రస్తుత దేశ సంక్షోభములో పైసభలు, తీర్మానములవల్ల ఫలితముండబోదని నాయకులు సలహా నిచ్చుటచే పైసభలు ప్రస్తుతము నిలిపివేయబడినవి. తిరుగా యెప్పుడు జరుగునదియు ముందు ప్రకటింపబడును.

నె. జి. జ. రై. సంఘ కార్యదర్శి.

సైమను నివేదికను భారతీయులు చదువరు.

మితవాదులకే తృప్తిని గూర్చకుండుట.

సైమను నివేదిక లండనులో విశేషముగా చెలామణి అవుచున్నది. కమేండరు కెన్వర్దీ గారు నివేదికను చదువువారికి వుండరనుచున్నారు.

బ్రిటీషుపత్రికలు అన్నియు తృప్తిని జూపుచున్నవి. కానీ డెయిలీ హెరాల్డు పత్రిక "డొమినియను స్టేటసు వాగ్దానము" నిలచియున్నదనుచున్నది.

భారతీయపత్రికలు ఆంగ్లోఇండియనువి దప్ప నిరసించుచున్నవి.

మితవాదులు సెటల్ వాడా యీమాదిరిగా ఎవరినిగాని తృప్తిపరుపజాలదనుచున్నారు. సేత్నా గారు ఎంతస్వల్పముగ యిన్వటికి యున్నదో అంత వరకు కమీషను మాదించినదనుచున్నారు. సి. ఎఫ్. ఆండ్రూసుగారు నివేదికాంశములు అబద్ధములనుచున్నారు.

మ్యాంచెస్టరు అడ్వైజరులో విల్ సన్ గారు యీనివేదిక యందు హృదయము లేదనియు, న్యాయవాది వాదమువలెనున్నదనియు, సామభూతిలేక "శ్రీరామ నవమి సంక్రాంతి వాడుకస్తే" ఏదోచేస్తామన్నట్లున్నదనియు నుడువుచున్నారు. అమెరికా పత్రికలు సంతోషమును వెలిబుచ్చుచున్నవి.

మదరాసు సముద్రతీరానికి వచ్చినదేవత!

మదరాసుబీచియందు ఏకోబకవస్త్ర నాలుగు రోజులుగా మైలాపూరుబీచినుండి ఉత్తరం కొట్టుకొనిపోవుచుండినది. ఇక వివిధవార్తలు వ్యాపించినవి. జాలరులుగాని దగ్గరకు పోయిన చెరుపు గలుగునని తెప్పల జోలికి పోలేదు. అది ఒక దేవత అనియు నాగూరునుండి వచ్చుచు తిరువళ్ళూరులో కలసిపోవునని ఒకకథ. సముద్రదేవత అవిర్భవించినకథ అందుపై ప్రజలు కుంపులుకట్టి దర్శనానికి పోయి పండు పువ్వు అర్పించసాగిరి. అంత హార్బరువారు స్టీముబోటులో దగ్గరకు పోగా అదిఒక పెద్దకొయ్య మొద్దనితేలినది. 30 అడుగుల పొడవు. క్రిందభాగం 10 అడుగులపైన సన్నముగా వుండుటచే నిటారుగా నిలిచి తేలిపోవుచున్నది. సూచిబట్టి దూరమునకు ఒక విగ్రహాకృతిగా కనబడినది. ఇది నాగూరు దేవతకథ.

శ్రీకస్తూరిదేవి విద్యాలయము నెల్లూరు.

పైవిద్యాలయము జూన్ నెల 15.వ తేది ఆదివారము తెరువబడును. ఇక మీదట విద్యాలయ వ్యవహారములన్నియు ప్రెసిడెంటు గారైన శ్రీ. కె. వి. రాఘవాచార్యులు గారే నిర్వహించెదరు.

ఇట్లు,
పొణకా కనకమ్మ.

అమోఘ ఔషధ రాజములు.

అమృతసంజీవిని:—గృహస్థులకు కల్పతరువు. సమస్త వ్యాధుల నివారించును. కలరా, జ్వరము, దగ్గులు మొదలగు వాటిని తేలు మొదలగు విషకీటక కాటులను క్షణములో నివారించును. మూర్ఛ, అజీర్ణ మొదలగు దీర్ఘవ్యాధులను గ్యారంటీగా పోగొట్టును. జగద్విఖ్యాతిగన్న యీద్రవమును వేరుగవర్ణింప అవసరము లేదు.

గనేరియా కుఠారము:—జలగవంటి యీఘోరవ్యాధిని, మలబడి తీవ్రరూపమును దాల్చిన దాని 10 దినములలో సమూలముగ నిర్మూలించును.

మేహకుష్ఠువు:—ఇది 30 దినములలో బాగుచేయబడును. వాతనొప్పులు 10 దినములలో రూపుమాపబడును.

ఇవిగాక.

జ్వరమాత్రలు, భేదిమాత్రలు, పక్షవాతమాత్రలు మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన మందులు మాదగ్గర గలవు. ధనాశలేక స్వల్పమూల్యమునకే ఇవి ఒసంగబడగలవు.

వెంటనే మా మందుల పరీక్షించి ఆరోగ్యసంపదను బొందుడు.

దేశిరెడ్డి శేషారెడ్డి,
విశ్రాంతిభవనం, నెల్లూరు.

జమీందారీ రైతు
15—6—1930
ఆదివారము.

అడియాస!

నిరాశాపూర్ణమైన దీర్ఘప్రతీక్షణ అనంతరము నిరాశను పరిపూర్తిగావించుటకు సైమను సంఘనివేదిక ప్రథమ ఖండము ప్రచురింపబడినది. నిర్వాసులు, కర్తలు వాంఛించినఫలితమును ఇది కల్పింపకపోవుట విచారణీయాంశము. సంప్రదాయముకు లోనగు చరిత్ర భాగమునను ముందు ప్రకటించినందులకు వారి ఆశయములు భగ్నములైనవి. సైమను ప్రభృతులు తమబ్రిటీషు రాజనీతి నైపుణ్యమునకు తోడు నిశితన్యాయశాస్త్రపుబుద్ధిని జోడించి ప్రచ్ఛన్నతమ హృదయంగమ మంజులశయ్యలో నిపేదికను సృష్టించినను అవగ్గతిభావసరళి, భావిసలహాల అస్పుటరేఖలు గోచరముగాకుండుటలేదు. విజ్ఞులగారు వాస్తవముల్లు యీనివేదికయందు హృదయమును స్పృశించి హృదయముగాని సాను భూతిమయమైనహృదయముగాని యిందుగానరావు. కేవలము న్యాయవాదియగు సర్. సైమను ఒక వాజ్యపు విషయమును అపగాహన పరచుకొని కూలికిగా వాదించు వాడమువలెనున్నది. అనుంకిత్తో భారత దేశమునకు సహాయము చేయవలయునను తన్నిశ్చితో సంచారముగావించి నివేదికను వ్రాసిన మాంచేగుమంత్రికి యీ విషయమున సైమను కేవలము విభిన్నులు. వారి వాదానుగుణ్యముగలయ్యమాటలతో భావము స్ఫురించేటట్లు భారతదేశచిత్రమును చిత్రించి విదేశీయులకు నూతనమదృశ్యము నొసగి భారతీయులు అక్రందించు ఉన్నతోన్నతాదర్శములకు అర్హమతులుగా లేరను మూలసూత్రమునట్టను రాజనీతి బోధలు, వింతభాష, ముసలికంటినీళ్ళు, నాలుక కొనను౦డిబుట్టినసానుభూతి, దేశ సంరక్షణ భాద్యత మొదలగు అంశములు గిబగాపు గూర్చుగా అల్లబడియున్నవి. ఈ నాలుగువందల పుటల గ్రంథమునే గాన మేయోవాన్యత్రావాసియుండినచో నోసబిగించుకొనియున్న జిన్నా ప్రభృతులే ఒక పెద్ద తుపానును లేవదీసియుందురు.

అందరికి దెలిసిన బహిరంగ రహస్యముచే సొకతాలి ఒక్కరుదక్క యీ నివేదికను మొగమాటముతోనైనా ఆదరించువారుగానరాకున్నారు. తిరుగుబాటు ప్రవృత్తిగలిగిన కాంగ్రెసు శిబిరమునటుంచుము. సహాయమునకు చేతులు జాచుచు అధికారుల మంచిమాటకు కనిపెట్టుకొనుండిన మితవాదబృందమే అడియాసతో నిట్టూర్పుల నిగుడ్చుచున్నది. సెటల్‌వాడా భారతీయులలో ఏపక్షమునకు గాని యిది తృప్తిని గూర్చజాలదని చేతులు దిప్పుచున్నారు. సేత్నాగారు ఎంత తక్కువయివ్వదగునో అంత స్వల్పమును సూచించుచున్నదనివాపోవుచున్నారు. ఇక ఆంగ్లేయులు ఆండ్రూసు మహాశయుడు చేగిన కోపముతో యీదృశ్యమే శుద్ధ అబద్ధమనుచున్నారు. పార్లమెంటు సభ్యులు కమాండరు కెంవర్త్‌గారు సైమను నివేదికను భారతదేశమునచదువువారేయుండరనుచున్నారు. ఇక జాతీయవాదులు కాందుఱేబిల్ సమావేశ శపథపేటికకు మరియొక చీలకొట్టబడినదనుటలో విపరీతమేమి గలదు? లండనులో నివేదిక విశేషముగా అమ్ముఱబోవుచున్నదని రాయటరు సంజయుడు తెల్పిన ఎవరికి ఊరట! మేయో గ్రంథమునకు మాత్రము యీ అతివ్యాప్తి దోషము పట్టియుండ్లేదా.

సైమను సప్తకము రెండున్నర సంవత్సరములు శ్రమకోర్చియు చాలవిషయములను నిష్పాక్షిక బుద్ధితో పరిశీలించి న్యాయైక చింతతో నివేదించియుండలేదని నివేదికను ఏకొలది చదివినవారికిగూడ గోచరింపకమానదు. మనస్సులో ఒక ఆదర్శమును నిల్పుకొని అట్లు భారత పరిస్థితులు లేవనియు అట్లు వుండియుండినచో ఏదైనను చేసియుండవచ్చును అను సాధారణ సూత్రమును సర్వత్రా సూచించుచు దేశము అక్షికలో లేదు కాబట్టి ముందుకు నడచుట దుర్లభమనుధ్వని గాన్పింపజేయుచున్నారు. అనగా సర్వపక్షములవారును తమ కినీసపు కోర్కెయని జపముచేయు మన్న డొమీనియన్ స్టేటును ఇక కొన్ని పురుషాంతరములకుగూడ సాధ్యముగాని కోర్కె అని తెలుపుచున్నారు. రాయలు కమీషనువారు కాందుఱేబిల్ సమావేశమును బ్రిటీషు రాజనీతి స్వహస్తములతో ధ్వంసము చేసికొన్నదన్న సత్యేతరము గాదు.

హిందు మహమ్మదీయ వైషమ్యమునకు రాజకీయములు ప్రధమ హేతువుగాకున్నను కలకారణములలో ఒకటి అనుట నిర్వివాదాంశము. దీనినిపీరు పూచి పెట్ట దలచుట హాస్యాస్పదము.

దేశసంరక్షణ సైన్యముల విషయమున స్కీనుకమిటీ సూచనలుగూడ పరికరింపకున్నవి. అనేకజాతులుగల భారత దేశమున నిష్పక్షపాతముగల్గి పాలింపగలిగిన సైన్యము దొరకదట! అందుచే ఇంగ్లీషు సైన్యమే బ్రహ్మకల్పాంతము వరకు యిచట ఉండవలయునట! ఇంతకంటే అసత్యవాద మింకొకటియుండదు. స్వాతంత్ర్యమును బొందువరకు వివిధ మతస్థులు, భిన్నదేశస్థులు జుట్లు జుట్లు పట్టుకొనుచుండిన కెనడాలో జాతీయ సైన్యము దొరకలేదా? ఐంచేసియుండిన సంయుక్త రాష్ట్రములు కెనడాను మ్రింగగలిగినవా? డచ్చివారితో నిండిన దక్షిణాఫ్రికాలో బ్రిటీషు సామ్రాజ్య సింహమును కాపాడగలిగిన సైన్యము దుర్లభమైనదా? ఇంతయేల శివాయి కలహమునందు, హైందవులను అడచినది వారి సోదరులే కాదా, నేడు పిమావరు మొదలగుచోట్ల స్వాతంత్ర్య సమరయోధుల కాల్చుచు, కొట్టుచున్నది భారతీయులేకాదా! అయినచో భారత దేశమున కేల జాతీయసైన్యమునకు కొదువయుండును. మరియు విదేశీయుల యానముల అరికట్టుటకు నానారాష్ట్ర సమితి, కేలాగు శాంతి పత్రములు లేవా ఏం యీ మృషాభీతి!

అన్నివిషయములందును యీ నివేదిక మితవాదుల మందమైన ఆశయములకే వెనుకబడియున్నదనిన భారతీయుల కెవరికిగాని సంతోషదాయిని కాజాలదు. శాసన సభాసభ్యులు భాద్యత ఎరుంగిరనుల సాహసము. లేని ధనమొసంగక శాసక సంస్థలను వృద్ధి గమ్మనిన ఎట్లగును. వ్యాధిని కనిపెట్టిన సైమను వ్యాధికారణము

చాలవరకు వారిరాజనీతియు అనుకూలతయుం గక పోవుట వింతలలోకెల్ల వింత.

నెల్లూరు సత్యాగ్రహ సమరము.

వివిధగ్రామములలో శిక్ష.

దామరమడుగు జట్టుకు శిక్ష.

దామరమడుగునందు తాటిగీలలనరికి నందులకు 8 మందికి కోవూరు మేజస్ట్రీటు ఇట్లు శిక్ష విధించిరి.

1. కాటంరెడ్డి పేరారెడ్డి.
2. చేవోలు రాఘవులు.
3. చేవోలు మస్తాను.
4. పొన్నలగడ్డ ఓబులురెడ్డి.
5. యాదాటి రామలింగం.
6. గుంటూరు వెంకటసుబ్బయ్య.

వీరికి 8 మాసముల కఠినశిక్ష.

7. సోమిరెడ్డి వీరారెడ్డి.
8. కోటంరెడ్డి శేషురెడ్డి.

వీరికి రు. 100 జరిమానా, కట్టనిచో ఒక వారముల శిక్షయు విధింపబడెను. పొదలకుంట రామిరెడ్డి, తిక్కవరపు వెంకురెడ్డి మైనరులైనందున వదలివేయబడిరి.

మైపాడు, గంగపట్నం జట్లకు శిక్ష.

తాటిగీలలనరికినందులకుగా 5 గురు మైపాటి వాలంటీర్లకు 6 నెలల కఠినశిక్షయు, గంగపట్నం వాలంటీర్లు 8 కి 9 నెలల కఠినశిక్షయు నెల్లూరు సబ్ మేజస్ట్రీటుచే విధింపబడినది. శిక్ష పొందినవారు.

1. గండవరపు హనుమారెడ్డి.
2. పట్నం బాలిరెడ్డి.
3. వేమిరెడ్డి సుదంరరామిరెడ్డి.
4. వేమిరెడ్డి కోదండరామిరెడ్డి.
5. డేగా వెంకురెడ్డి.
6. అయితా సుబ్రహ్మణ్యం.
6. బండి శేషురెడ్డి
8. బాడి వెంకటస్వామిరెడ్డి.

కావలిలో విచారణలు జరిగి నెల్లూరు వారుకులకు క్రింది విధమున శిక్షలు విధింపబడినవి.

1. వేమూరు లక్ష్మయ్య.
2. ఖాసా సుబ్బరావు గారలకు

5 నెలల కఠినశిక్షయు ఒక నెల విడిఖైదు

అనంతాచార్యులుగారికి

నాగులపల్లెలో వాలంటీర్లకు బసయిచ్చినందులకు 5 నెలల కఠినశిక్ష ఒసంగబడెను.

పెండెం వెంకటాద్రియులుగారికి

ఒకసంవత్సర కఠినశిక్ష విధింపబడినది.

నాగులపల్లెవారికి మరి 4 గురికి జరిమానా విధింపబడినది.

మదమనూరు, మిట్టాత్మకూరు వారు తాటిగీలలనరికినందులకు అరెస్టుచేయబడి క్రింది 7 మందికి 4 నెలల కఠినశిక్ష విధింపబడినది

అన్నంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి.
నరాల సుబ్బరామానాయుడు.
దొడ్లా సుందరరామిరెడ్డి.
కంచి రాజగోపాలాచార్యులు.
గుండం సుబ్బరామిరెడ్డి.
కలికి వెంకటస్వామిరెడ్డి.
పడాల పెంచలయ్య.

అద్దా లక్ష్మీనారాయణ బాలుడగుటచే 2 మాసముల విడిఖైదును ఒసంగబడినది,

ఉప్పుకొనినందులకు బెజవాడ రామిరెడ్డి కేసు 16 తేదీ జరుగును.

క్రైస్తవులు రౌండుటేబిల్ సమావేశమున పాల్గొనరు.

షౌకతాలీగారికి శృం,

ఆంధ్ర దేశమున నిర్బంధ పఠం పర.

తంజావూరులో అరెస్టులు.

18మంది వాలంటీర్ల జట్లు వేదారణ్యమునకు పోవుచుండ తంజావూరునందు అందరూ అరెస్టు చేయబడిరి.

సైకలస్టయిల్ సింహపురి.

నెల్లూరులో ప్రచురింపబడుచున్న సింహపురి రు. 500 లు ధరావత్తు కోరుటచే ముద్రణము నిలిచిపోయినది. కాని పాటూరు బాలసరస్వతమ్మ (వాలంటీరు)గారి సంపాదకత్వమున స్థిరరూపమున సైకలస్టయిలులో వచ్చుచున్నది. ఇకముందు ప్రతిదినము ప్రకటింపదలంచుచున్నారని మాకు తెలియజేయుచున్నారు.

షౌకతాలిగారికి పరాభవము.

గందరగోళముచేసి ఆలీసోదరులు దక్షిణాఫ్రికాకు పోవనుండ అచటి ముస్లిములు ఇట్లు వారికి తంతినిచ్చిరి:—మహాత్ముని ఉద్యమమును నీవు నిరోధించుటకు ఇచటకు రానవసరములేదు. సత్యాగ్రహమున చేరిన వెంటనే నీకు యిచట ఘనతర సుస్వాగతము జరుగును.

రీనాల్డ్సుగారు.

మహాత్ముని శిబిరము వైస్రాయికి అందజేసిన రేజినాల్డు రీనాల్డ్సుగారికి మహాత్ముని సందర్శించుటకు అనుజ్ఞ నొసంగబడలేదు. అందుచే ఇంగ్లండుకు పోవుచున్నారు. ఇంగ్లండులో భారతదేశమునకు అనుకూలప్రచారము గావించి ప్రతికూల ప్రచారమునకు నిరోధము గావించనున్నారు.

క్రైస్తవుల తోడ్పాటు.

నాగపూరునందు హైందవ క్రైస్తవులు అన్ని ప్రాంతములవారును సమావేశమై రౌండు టేబిల్ సమావేశమున పాల్గొనరాదనియు, మహాత్ముని రాజీ చేసుకొని రాజకీయ నిర్బంధితుల నందరిని విడిచిపెట్టవలయుననియు తీర్మానించిరి. వివిధ రాజకీయ పక్షములవారు సత్యాగ్రహ ఉద్యమమున చేరవలయునని తీర్మానించిరి.

దక్షిణాఫ్రికానుండి వాలంటీరు దళము,

దక్షిణాఫ్రికానుండి 25 వాలంటీర్లదళము యిచట సత్యాగ్రహమున పాల్గొనుటకు బయలుదేరెను. తే 27 ది బయలుదేరి జూలై తే 6 ది బొంబాయిలో దిగెదరు.

దెబ్బలవలన వాలంటీరు మరణము.

ధర్సనాదాడియందు పాల్గొని దెబ్బలుతినిన కేవహలా అను విల్లెపార్లె వాలంటీరు దెబ్బలవలన ఆసుపత్రిలో చనిపోయినాడు. ఇతడు 3-వ వాడు.

కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము,

వర్కింగుకమటీ మోతిలాల్ అధ్యక్షత క్రింద సమావేశమై యిట్లు తీర్మానించిరి:—కొత్త ఆర్డినెన్సుల ధిక్కరించవలయును. పికెటింగులు ద్విగుణీకృతశక్తితో సాగించవలయును. గుజరాతు, కర్నాటక, ఆంధ్ర మహారాష్ట్రములు పన్నుల నిరాకరణమును సాగించవచ్చును. పత్రికల ప్రచురణమునకు అనుజ్ఞ నొసగబడినది.

పంజాబులో అరెస్టు.

పంజాబులో యింతవరకు సత్యాగ్రహ సమరమున షుమారు 1000 మంది చెరసాలకంపబడిరి.

లక్ష్మీబాయమ్మగారికి శిక్ష.

ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు అరెస్టుచేయబడి 6 మాసముల శిక్ష విధింపబడినది. ఏ. క్లాసు ఒసంగబడినది.

మదరాసువారికి సంవత్సరం శిక్ష.

మదరాసునందు అరెస్టుచేయబడిన 10 మంది వాలంటీర్లకు శ్రీహరిరావునాయుడుగారు సంవత్సరము కఠినశిక్ష విధించిరి.

కందుకూరులో కాంగ్రెసు ప్రచారము.

ఖాసా సుబ్బరావుగారి తీవ్రప్రచారమువలన కందుకూరు ప్రాంతములందు 1000 రాట్నములు పనిచేయుచున్నవి. ఇక నెల్లూరుమండలమున ఖద్దరు కొట్టు తీరగలదు.

గుంటూరు న్యాయవాదుల అరెస్టు.

వింజమూరు కృష్ణమాచారి, కొండ్రు వేపా మొదలగువారిని చాలామందిని అరెస్టుచేసిరి. బౌద్ధ చరిత్ర గ్రంథకర్తలు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అరెస్టుచేయబడి 1 సం॥ శిక్ష విధింపబడినది. ఇంతవరకు యీ మండలమునుండి 300 మంది చెరకంపబడిరి.

సైమను సంఘ నివేదిక ప్రథమభాగ ప్రచురణము.

హైందవుల సమాలోచనకుగా ప్రథమ భాగమును ప్రచురించుట.

కమీషను నివేదిక అభిప్రాయములు ప్రచ్ఛన్నముగనున్నను ఇట్లు స్ఫురించుచున్నది. 1917 ఆగస్టు నివేదిక నిలిచియుండును. డొమినియను స్టేటసునకు యిప్పుడు తావులేదు. హిందూ మహామ్మదీయ స్పర్థకు రాజకీయములు కారణములు గావు. ఓటింగు అధికారము విద్యాధికులకు ఒసంగవలయును. స్త్రీలస్థితి వృద్ధిచేయవలెను. భారతీయ సైన్యము దుర్లభము. రాజకీయ పక్షములు (స్వరాజ్యపక్షము దప్ప) లేవు. భారత శాసనసభ్యులకు బాధ్యతలేదు. స్థానికసంస్థలు బాగుగ పనిచేయలేదు. విద్యాభివృద్ధి తృప్తికరముగానున్నది. దేశమున జాతీయ భావము సుస్పష్టముగనున్నది.

భారతదేశమందు అన్ని పక్షములవారు వివిధ భిన్నవిధముల ప్రతీక్షించుచుండిన సైమను సంఘనివేదిక ప్రథమభాగము పత్రికాంశములు మాత్రము 10 తేది ప్రకటింపబడినవి. సూచనలు పొందుపరచబడు భాగము భిన్నముగా 24 తేది ప్రకటింపబడును. నిష్పక్షపాతముగా యోచించుటకు అవకాశ మొసంగుటకుగాను యీ క్రొత్తవిధానము నవలంభించితిమని కమీషనువారు నుడువుచున్నారు. 7 సభ్యులు ఏకాభిప్రాయులై యున్నారు.

నివేదిక స్వరూపము.

ఇది 409 పేజీలలో 7 ప్రకరణములుగల సంపుటి. 20000 మైళ్లు సంచారముగావించి ఆ వేళల విచారించితిరి, భారతీయ వ్యవహారములు తెలియని బ్రిటీషువారికై యిది ప్రత్యేకముగ వ్రాయబడినది. ఇందు సమస్యల పూర్వరంగ వివరింపకేగాని తమ అభిప్రాయమ్ముల క్రోడీకరించి యుండలేదు. భారతీయుల ప్రధానసంస్థలవారు బహిష్కరించక పోయినను సర్వపక్ష సమావేశమువారి నెహ్రూనివేదిక వలన వారి అభిప్రాయములను పరిశీలించ గలిగితిమనుచున్నారు.

అవతారిక.

భారతీయ భావి రాజ్యాంగ ప్రణాళిక విషయమై 1917 ఆగస్టు ప్రకటనమునందే వివరింపబడియున్నది. దాని కనుగుణ్యముగనే మా నివేదికను తయారుచేసితిమి. మాసంఘమున భారతీయులు లేకపోవుటచే లోపమును దీర్చుటకు రాష్ట్రీయ సంఘములేర్పరుపబడినవి. భారతీయులు ఆత్మగౌరవసంపన్నులు. కించిత్తు అయినను లోపమును సహించరని గ్రహించగల్గితిమి. మాపని నివేదించుటేగాని పార్లమెంటుకు సూచించుటగాదు.

ఇంగ్లీషు భాషా వ్యాపకముచే దేశగౌరవమును పెంచుటకు విద్యాధికులు పట్టుదల వహించుచున్నారు. విశాలభూమియందు నివసించు నానాజాతి ప్రజలయందు ప్రబలిన జాతీయతా భావమును తృణీకరింపజాలము.

గ్రామ్యజీవనము.

భారతదేశమున గ్రామములజూచిన అభివృద్ధికై ఇంకను చాలాపని చేయవలసియున్నదని తెలియుచున్నది. సామాన్య రయితులలో మార్పులేదు. రాజకీయములందు ఆసక్తిలేదు. గ్రామ్యజీవనానంతముల విప్ప ఇతరము వారికి రుచించవు.

విద్యాధికులు పాశ్చాత్య వాసనలు గలిగియున్నారు. ఇట్లయ్యు వీరు తమ ప్రాచీన ప్రాచ్య సంప్రదాయములను సమన్వయించుకొని జీవించుచున్నారు. జమీందారులకు ఒకవిధముగ యిచట పలుకుబడియున్నది.

హిందూమహమ్మదీయ సమస్య.

ఇచటి హిందూమహమ్మదీయ వైమనస్యము ఐరోపాయందలి విభేదములంటివిగావు. అన్ని విషయములందును ఇచట అంతరముగలదు. ఉభయపక్షముల వారి జీవిత ప్రియములను భిన్నముగా విరోధభావము చెలరేగుచున్నది. యీ వైమనస్యమునకుగా ప్రత్యేక ప్రాతినిధ్యము మొదలగు రాజకీయములు కారణములుగాక మత వైమనస్యముకే బీజములగుచున్నవి. యీవిషయమై [illegible] నది. అధిక [illegible] వృద్ధికి విరోధ [illegible] మహమ్మదీయులు గోరుచున్నారు. ఈక్లిష్టసమస్యను భారతీయులు పరిష్కరించగలరని మాకు సంపూర్ణ విశ్వాసముగలదు. అల్పసంఖ్యాకులు సిక్కులు, ఐరోపియనులు, నిమ్నజాతులు, ఆంగ్లో ఇండియనుల విషయములు ప్రధానముగ గమనింపదగియున్నది.

స్త్రీల స్థితి.

స్త్రీల రాజకీయ, ఆర్థిక, సాంఘిక స్థితులు చర్చింపబడినవి. ఉపాధ్యాయినుల సంఖ్య, నర్సుల సంఖ్య వృద్ధిచేయవలయును స్త్రీలభివృద్ధి ఇతర అభివృద్ధులకు పునాది. వీరు విద్యావంతులై పౌరజీవితమున పాల్గొనువరకు యీసమస్య పరిష్కరింపబడజాలదు.

రాష్ట్రములు.

దీర్ఘచర్చ తదనంతరము బర్మాను హిందూదేశమునుండి వేరు చేయవలయుననుచున్నారు. మదరాసు రాజధానిలో భాషాప్రయుక్త రాష్ట్రాందోళన సంగతిగూడ ప్రస్తావించబడినది.

భారతదేశ సైన్యము.

ఇది చాల క్లిష్టమైన ప్రశ్న అనుచున్నారు. కాని ఉపేక్షింపరాదు. ఇతర డొమినియనులకు లేనిబాధ ఒకటి సరిహద్దు ప్రాంతములందు భారతదేశమునకు కలిగియున్నది. మరియు వివిధమతము లుండుటేగాక యుద్ధగౌరవమున సమ శక్తి సామర్థ్యముగలిగిన జాతులచటలేవు. అందుచే అన్యోన్య సద్భావప్రియము లేక, వివిధ భిన్న జాతులయొక్క ఒక ప్రత్యేకక్రింద పాలింపబడు హైందవ సైన్యదళము జనసామాన్యమునకు విశ్వాసముగలవానిని సృష్టించుట దుర్లభము. అందుచే బ్రిటీషు సైన్యముండుటచే ఇచట శాంతి నెలకొల్పబడుచున్నది. భారతీయ జాతులనుండి యే సైన్యమును ఏర్పడిన ప్రభుత్వము చాల ఆపదలకు లోనుగావలసి యుండును. అందుచే బ్రిటనులో శిక్షణమును పొందిన బ్రిటీషు సైనికులక్రింద భారతసైన్యముండవలయును, ఆ మంత్రులకు బాధ్యతవహింపవలయును.

సంస్కరణములు.

ఇకముందు సంస్కరణముల విచారణకు కమీషనుల నియమింపరాదనుచున్నారు. ఆస్తి పరిమాణమునుబట్టి ఓటింగు అధికారమొసంగుటచే బీదవారు స్త్రీలు వెనుకబడిపోయిరి. నూటికి 90మందికి చదువురాదు. ఓటింగు అధికారము తక్షణం వృద్ధి చేసిన వ్యయప్రయాసలకు లోనుగావలసియున్నది. ప్రతినిధులందరును ఒకపక్షమునకు చెందక వ్యక్తిగతమైన పలుకుబడిమీదనే సభలలోనికి ప్రవేశించిరి.

రాజకీయ పక్షములు.

బ్రిటనులోవలె ఇచట రాజకీయపక్షములు లేవు. అనేక భిన్నమైన పేరులతో సాంఘిక విషయములపై యేర్పడిన పక్షములు చాలగలవు. విధ్వంసకవాదమునుగలిగినది స్వరాజ్యపక్షమొక్కటే రాజకీయ పక్షము. సాంఘిక పక్షములయొక్క మదరాసునందలి జస్టిసువర్గము, పంజాబులో సంయుక్త జాతీయపక్షము ఒకవిధముగ రాజకీయ పక్షములు. ద్వంద్వ ప్రభుత్వవిధానము సఫలమైనను నిర్మాతలనుకొన్నంత బాగుగ పనిచేయకపోయినను తృప్తికరముగ పనిచేసినది. శాసనసభా సభ్యులు బాధ్యతవహించి మెలగియుండలేదు.

భారతశాసనసభ—అధ్యక్షుడు.

విశాలమైన యీ దేశమున పార్లమెంటరీ విధానమును సాగించుట కష్టతరము. ఎన్నుకోబడిన వెంటనే సభ్యుని బాధ్యతదీరి నియోజకవర్గమును తలంచక ఉపేక్షించుచున్నారు. మరల ఓటును యాచించుటకు దప్ప వారిపొంతకైనను పోరు. ప్రభుత్వమునకు కేవలము నిరోధకములైన పత్రికాభిప్రాయములపై ఆధారపడుచున్నారు. భారత కేంద్ర కార్యనిర్వాహకవర్గము స్వతంత్రమైనది. శాసనసభ అభిప్రాయముతో వారికి పనిలేదు. అందుచే సభ్యులు బాధ్యతనెరుంగక ప్రభుత్వమును విమర్శించుచున్నారు. యీసభ అధ్యక్షుడు తనకు విశేషాధికారము గలదని చలాయించుచున్నాడు. ఇది పార్లమెంటు స్పీకరుపదవికి భిన్నముగానున్నది.

ప్రజాభిప్రాయము పత్రికలపై ఆధారపడియున్నది.

స్థానిక స్వపరిపాలనము.

స్థానిక స్వపరిపాలనమున అధికార అధ్యక్షులనుండి అనధికారులకు అధికారము వచ్చుటచే ప్రజలలో ఆసక్తి గలిగినది. కాని పరిపాలనము అంత తృప్తికరముగా జరుగకపోయినను ముందు వృద్ధికాగలదను సూచనలు గలవు.

విద్యాభివృద్ధి.

[illegible] తగ్గినది. ... కారణము ... అని తీని విమర్శనైన పాట్నాను నివేదికా ... లాలాపాటితో ఏకీభవించుచున్నారు.

బ్రిటాభిప్రాయము.

రాజకీయములందు వెనుకపాటులు, విద్యావంతులు పొట్లాడుచున్నారు. ప్రపంచములో ఇతరదేశములందుకంటె ఇచటకూడ 500000 గ్రామముల లోని కర్షకులు ఇంకు పొట్లాడుటలేదు. తమ అభిప్రాయములపై ప్రభుత్వము ఆధారపడియుండవలయునను అభిప్రాయము సుస్పష్టముగ నున్నది. రాజకీయముగ భారతదేశము చాల ఆందోళితమైయున్నది. వీధులలో తీవ్ర సంచలనముచే యితర దేశములందు గలిగినట్లు ... కలో బొంద ఆసింపుచున్నారు. ... సమాన హక్కులను గోరుచు వారి ... ఏ మాత్రముగాని సహించజాలకున్నారు.

ముగింపు.

స్వపరిపాలనా ... లో నిండిన ... వారు భారతీయులపట్ల సానుభూతిని చూపకుండజాలరు. భారతదేశమును ... గావించిన వాగ్దానమును కాపాడవలయును. విజ్ఞాన విధానమునకు ... ప్రయత్నముల సలుపవలయును ... దేశాభివృద్ధిని అరికట్టుచున్నవని ప్రార్థించుచున్నారు. భారతీయులు వీటిని సమయించుటకు ... గ్రహించవలయునని ... వారు నివేదికను పూర్తిగావించుచున్నారు.

పికెటర్లకు శిక్ష.

మదరాసునందు విదేశవస్త్ర షాపులదగ్గర పికెటింగు చేయుచుండిన కొందరు వాలంటీర్లు అరెస్టు చేయబడి శిక్షింపబడిరి. శ్రీ టంగుటూరు ప్రకాశంగారి పుత్రుడు హనుమంతరావుగారికి ఒకసంవత్సర శిక్ష విధింపబడినది. యిచట 100 మంది చెరకంపబడిరి.

మార్షల్ లా ధిక్కారము.

షోలాపూరునందలి సైనికశాసనము జారియపరాకమును నిషేధించుటచే సత్యాగ్రహమును సలుపుటకు పూనానుండి 100మంది వాలంటీర్లు బయలుదేరి పోయిరి.

144 ప్రయోగము

రాజమండ్రి, కాకినాడలందు 144 సెక్షను ప్రయోగింపబడినది. సత్యాగ్రహ శిబిరమును పలు తావులలో నిర్మూలముగావించిరి.

జీవితమంతయు వేచియుండిన పవిత్రప్రేమమయి.

నెపోలియన్ మహాచక్రవర్తిని ప్రేమించిన యువతి విషాదగాథ.

మరుపూరు కోదండరామరెడ్డిగారు.

మార్సేల్సు నగరమున డెసిరీ అను తరుణి నిష్కల్మషప్రేమభగ్నమయ్యా నెపోలియన్ ధ్యానముతో కీర్తనల మలగడపి భగ్నావాంఛా హతిచే వికలమనస్కురాలై కృశించి పరమపదించినది.

నెపోలియన్ మానసిక దార్ఢ్యము.

నెపోలియన్ ప్రపంచమున అధికార నిర్వాహణమునకుగా అవతరించినాడు తన పురుషత్వమునకు అత్యంతమోదపరమైనవి. స్త్రీలోల్యము పురుషులను అణచుటయే యని స్మరించుకొన్నాడు. ప్రేమోన్మాదుడై సర్వమూ పరిత్యజించే [illegible] కాముకుడు గాడు. [illegible] హృదయమును నమలివేసే [illegible] క్షించుచుండేవాడు [illegible] ద్వేగముండినా ఎప్పుడునూ దాసుడై [illegible] యుండలేదు. తాను అత్యంతము ప్రేమించిన జోసఫైన్ బోహార్నేయొక్క తలంపులుగూడ ఒక్కరాత్రి నిద్రనుగాని, ఒకదినపు పనినిగాని భిన్నము చేసియుండలేదు.

రూపవంతుడుగాడు కానీ, నెపోలియను రూపవంతుడుగాడు.

చిన్నఆకృతి, పొట్టికాళ్ళు, కుంటు నడక, కాంతిరహితమైన దేహఛాయ వేదనాహతిదూలిన ముఖము. కానీ, లోతుకు గుచ్చగలిగిన నిశితదృక్కులు గలవీతనికి.

ఇట్లు ఆకర్షణ యాకృతిగాకున్నను ప్రతిస్త్రీయు విశిష్టమైన ఆకర్షణాసక్తులు కలిగియుండేది. దీనికి హేతువైన నిగూఢరహస్యమెవ్వరికిని తెలియదు. తన జీవితమంతయు సర్వేశుడైయుండియు హృదయంగమ పద్ధతి, మనోజ్ఞమైన దృక్కుల చేత ప్రతియువతిని తన్ను నిష్కలంకముగ ప్రేమించుచున్నాడని వారికి స్ఫురింపజేసేవాడు. ఇతడు అంగనల ప్రేమించుట, వారు ఇతనిని ప్రేమించుట మాత్రము యదార్థము. మార్సేల్సునందు సైనికోద్యోగిగా నుండినప్పుడు నిశీథాల లోపలపు పరిభ్రమణాల అనంతముగ గావించుచుండినను అది ఇతని మహాత్తర భవిష్యత్తును కొంచెపరచజాలక పోయినది. అన్నివిధములగు యువతులు, వివిధవయస్కులు ఇతనితో వినోదించెనివారు. అన్నివిధముల వివిధకన్యలతో వారినను భరించేవాడు.

జీవితాంతమువరకు సాగిన ప్రథమ పరిచయము.

ఈ మహాచక్రవర్తి నెపోలియన్ బోనపార్టు యొక్క చరిత్ర ప్రేమగాథకు సంబంధించిన జోసఫైనకు ముందు అనవసరరాజకీయములు భగ్నము చేసిన మరియొక పరిణామో ద్రేకముగలదు.

అదియామన 1795 లో మార్సే [illegible] నగరమున విప్లవవిజృంభణము [illegible] యుచుండినప్పుడు జరిగినది. విధిచే నెపోలియన్ భార్యగా నిర్దిష్టమైనట్లు గాన్పించిన డెసిరీఅను యీబాలిక మన్మథశరగతికి బొడిచి ఒకరుండినది. మ్యాడెంక్లేరికోమారై.

వారమే అనురక్తికి మూలము.

నెపోలియన్ తమ్ముడు జోసెఫ్ ఒకనాడు ఒకచోట బందీగా యుండిన ఒక యువతిని ఇల్లు చేర్చినాడు. అనుదినము బాలిక జూలీకి ఇతనికి పరిచయము బలసిపోయినది. ఒకనాడు జోసెఫ్ యీసుఖకుటుంబముతో పరిచయము గావించుటకు నెపోలియనును అదటుకునిపోయినాడు. అచటనే ప్రథమమున జూలీసోదరి డెసిరీనిచూచి ముగ్ధుడై ఆమె చూపులచే ఆకర్షితహృదయుడైపోయినాడు. ఈ నలుగురు తరుణవయస్కులు స్నేహితులైనారు.

ఒకనాడు డెసిరీకి నెపోలియనుకు తీవ్రవాదము రేగి కలహముగా నెకదిగినది.

"అయితే అబ్బాయి, నాకుజ్ఞానం లేదంటావా" అన్నది [illegible] "అంతా అట్లే అమ్మా! అయినా [illegible] దుర్వ్యమైన వాక్యములు పలకడం హృదయంగమవిషయమా" అన్నాడు బోనపార్టు నిరసాదిగా. (సశేషము.)

విదేశవస్త్ర బహిష్కారము—మహమ్మదీయుల తోడ్పాటు.

వివిధనాయకుల అరెస్టులు.

గాంధీజీదినము—యూరేగింపుత్సవము.

బొంబాయిలో గాంధిమహాత్ముని అరెస్టు దినము మైలు పొడవైన పెద్ద వూరేగింపుతో జరుపబడినది. పఠానులు, సిక్కులు, ముస్లింలు, గుజరాతీయులు, వివిధజాతులు వీరిస్త్రీలు పాల్గొనిరి. గంభీరమైన వూరేగింపు నిశ్శబ్దముగా జరిగినది.

బొంబాయిలో 30 మిల్లుల పనివారు 65000 మంది మహాత్ముని గౌరవార్థము ఆనాడు (౯-తేది) పనిమానిరి.

పికెటర్లను కొట్టుట.

కలకత్తాయందు కాంగ్రెసువారు పారాయి అంగళ్ల పికెటింగు ప్రారంభించిరి. ఇందు 40 మంది స్త్రీలుకూడ పాల్గొనిరి. కొంతసేపయిన తర్వాత పోలీసువచ్చి పికెటర్లను లాఠీలతోమోది చెదరగొట్టిరి.

విదేశవస్త్ర బహిష్కారము మహ[illegible]దీయులతోడ్పాటు.

విదేశవస్త్రములు, మద్యముల బహిష్కారముల గావించి పికెటింగు జరుపుటకు జమయతుల్ ఉలేమాసభవారు వాలెంటీర్లను ప్రోగుచేయించుచున్నారు. చాలమంది చేరుచున్నారు.

ఉలేమాసభ [illegible] మౌలానా అహమ్మద్ సయ్యదుగారిని ఎవరో మోటారులో కొట్టిపారిపోయిరి.

క్రొత్తఆర్డినెంసుల ధిక్కరించి బొంబాయివారు పికెటింగుజరిపెదరు.

మదరాసు వాలెంటీర్ల అరెస్టు.

మదరాసులో ౯వ తేది 144 ఉల్లంఘించుచు ౯ వాలెంటీర్లు చౌకలో సభజేయ పోలీసువచ్చి వాలెంటీర్ల నందరిని అరెస్టుచేసి తీసికొనిపోయిరి.

బందరులో 144 సెక్షను.

బందరులో 144 సెక్షను ప్రవేశపెట్టుచూ ముట్నూరు కృష్ణరావు మొదలగు పెద్దలు సుమారు 40 మందికి నోటీసులు అందజేయబడినవి.

6 తేది పోలీసువారు కృష్ణరావు నోటీసును ధిక్కరింప అరెస్టు చేయబడిరి.

సాల్టుశాసనముక్రింద 2 ఏండ్ల శిక్ష.

కాకినాడ వాలెంటీరు దళాధిపతి ప్రతివాది భయంకర వెంకటాచారిగారు. పినల్‌కోడు 117 సెక్షను ఉప్పుశాసనము 74 ల క్రింద 3 ఏండ్ల కఠిన శిక్ష విధింపబడినది. ఇదే నేరమునకు మహరాష్ట్రమున 4 మాసముల శిక్ష విధింపబడెను.

క్రైస్తవుల విజ్ఞప్తి

కొడయికెనాలు వందలి వివిధ సంఘములకు చెందిన యూరోపీయ క్రైస్తవులు 65 మంది భారతదేశమున సద్భావము శాంతి నెలకొనవలయునవియు, భారతదేశమున సత్యస్థితికి గొనివచ్చుటకు సదా ప్రార్థనల జరుపుచుండవలయునవియు ఒక ప్రకటనమును గావించిరి

బందరులో శాసనధిక్కారము.

బందరు 144 సెక్షను ప్రకటింపబడుటచే ప్రతిదినము 4 గురేసి వాలెంటీర్ల అట్లుకొందు [illegible]గమున బయలుదేరుచున్నవి. వారందరూ అరెస్టు చేయబడుచున్నారు.

వేంకటగిరి క్రొత్తదివాను తేనెబూసిన వాదర!

క్రొత్త దివాంజీగారి ఎలెక్షను ఎత్తుల చూడండి:—

చెరువులుయిప్పుడు నిండియుండుటచే రిపేర్లుచేయిస్తామని చాటుచున్నారు. అన్ని చెరువులను ఒక్కసారి కన్నెత్తి చూడబ[illegible]

ఉపేక్షించ మన్నారు వీరిని!

గతఎన్నికలలో ఇచ్చినవాగ్దానాలను ఎన్నిటిని చేయలేదు?

తమ రాజకీయ వాదరకు తేనెబూసి రైతులను చవిచూడమంటున్నారు యీ అర్థ రాజకీయ వేత్తలు!!

అతిథ్య మిచ్చినందులకు శిక్ష.

అమలాపురమునందు సత్యాగ్రహులకు అతిథ్య మిచ్చినందులకుగా నడింపల్లి సుబ్బరాజు, దుప్పూరు వెంకటేశ్వరు, నూకల వెంకటరత్నం పుల్లెల నరసింహమూర్తి, డాక్టర్ సుబ్రహ్మణ్య అయ్యంగార్ గార్లకు ఆరేసినెలలు కఠినశిక్ష విధింపబడినది.

యిల్లే లిక్కాని వెంకటరత్నం (ఎం.ఎల్.సి. మల్లిడి సత్యనారాయణరెడ్డిగారలకు గూడ శిక్ష విధింపబడినది.

బొంబాయినాయకుల అరెస్టు.

బొంబాయి కాంగ్రెసు భవనమును కొన్ని వందలమంది పోలీసులుముట్టడించి సభజేయుచుండిన బొంబాయి వార్ కౌన్సిలుసభ్యులు 6 గురిని అరెస్టుచేసిరి. వీరితోకూడ పండిత మదనమోహన మాలవియాగారి కొమారుడు ముకుందమాలవియా గారిని అరెస్టుచేసిరి.

వైస్‌రాయినిచూడ నిరాకరించుట.

బొంబాయి ఛేంబర్ ఆఫ్ కామర్సువారు [illegible] ఆసెంబ్లీసభ్యుడు సర్ పురుషోత్తము దాసు టాకూరుదాసును. శాసనసభనుండి లాల్ రంజనీగారిని రాజీనామాలు పెట్టుమని కోరుచు అనుకొన్న విధముగ వైస్‌రాయితో సంప్రదించుటకు నిరాకరించిరి.

డర్బీ గుర్రపుపందెము.

ఇంగ్లండులో జూను 4 తేది [illegible] ప్రపంచవిఖ్యాతమైన యీ పందెములు జరుగును. యీ సంవత్సరము ఆగాఖానుగారి బ్లెన్‌హీం అను గుర్రము గెలిచినది ఇదియే భారతీయుల ప్రథమ విజయము. దీనికి సంబంధించిన కలకత్తాలాటరీ ప్రథమ బహుమతి లండనులో ఒక వీధియాచకునికి వచ్చినది.

క్రూరాత్ములైన దొంగలు.

రాజమహేంద్రవర ప్రాంతమున జాగు[illegible]పాడు గ్రామమున నిశీథములో ఒక వైశ్యునింటి దొంగలు ప్రవేశించి ఒక పురుషుని ఒక స్త్రీని మెడగోసి చంపి యిద్దరిని తీవ్రముగాగాయపరచి నగలతో పరారిపోయిరి.

ముద్రణాలయమునకు సెక్యూరిటి

కాకినాడలో మందపాక రంగయ్యగారు చెరయందుండుటచే వారిస్థానే వారి స్వకీయముద్రణాలయమునకు అచ్యుత రామయ్యగారు ప్రింటరుగా నిల్లదేసినపుడుపోగా అర్డినెంసు ప్రకారము రు 1000 ధరావత్తుకోరిరి.

అరబ్బీ పాఠశాలసమ్మె.

ఢిల్లీయందు చాల ప్రఖ్యాతమైన ఒక అరబ్బీ పాఠశాల ఉపాధ్యాయుడు వసీరునందు పెషావరులో చనిపోయినవారు. త్యాగవీరులు కారనుటచే విద్యార్థులు కినిసి ఉపాధ్యాయుడు క్షమాపణ వేడువరకు పాఠశాలకురామని సమ్మెకట్టిరి.

సైమను సంఘసభ్యత్వమునందుకుఫలితము,

సైమను సంఘసభ్యుడుగానుండిన వెర్నన్ హార్టుషారన్ గారు యిప్పుడు థామస్ గారిస్థానే నిరుద్యోగ శాఖామంత్రిగా నియమింపబడిరి. థామస్ గారు డొమినియనులమంత్రి అయిరి.

సరిహద్దురాష్ట్రమున తిరుగుబాటు.

పశ్చిమసరిహద్దుల వద్దల కొండజాతులవారు తిరుగబడి పెషావరుజిల్లాయందు ప్రవేశించినట్లు తెలియుచున్నది. ప్రభుత్వము గుడర్యల దీసికొనుచున్నది. కొండలవారు కొందరు, ఉద్యోగులను ఎత్తుకొనిపోయి కొంతకాలము తర్వాత వానినవదలిపెట్టిరి.

ఇంగ్లండుకు ౫-వ వంతు వరుంబడిని భారత దేశము కూర్చుచున్నది.

లీవాను బ్రూకుప్రభువు, మార్కెట్ మీరాయరు ప్రభువులు భారతదేశమునకు తీవ్రమైన ప్రతికూల ప్రచారము గావించుచూ యిప్పుడు బ్రిటిషు దేశపు జనుంబడిలో ప్రతిష్ఠానువందు 4 మిలియనులు అనగా ఐదవవంతు భారతదేశమునుండి వచ్చుచున్నది. గావున భారతదేశమును పోగొట్టుకొనరాదని గోలబెట్టుచున్నారు. నిజము చెప్పినందులకు మీకు వందనీయులు.

బ్రహ్మాండమైన విమానము.

ఇంగ్లండు జర్మనీవారు గ్రాఫ్ జెప్లిన్ అను పెద్దవిమానమును చేయ ఇంగ్లండు ఆర్. 100 ఆర్. 101 అనువాటిని చేసిరి. ఇప్పుడు అమెరికావారు 900000 డాలర్లతో అన్నిటికంటె పెద్దవిమానమును ఫ్లైయింగ్ ఫోర్ట్రెసను పేర నిర్మించుచున్నారు. ఇది గంటకు 100 మైళ్లుపోవును. 547 అడుగులపొడవు 100 టన్నుల బరువు. 4800 గుర్రములశక్తి. ఇందు 2 విమానములు 10 మరఫిరంగులు అమర్చబడును.

రాపూరు తాలూకా రైతు సంఘ

~~కార్యనిర్వాహక సభ.~~

రెండవ సమావేశపు కార్యనివేదిక.

రైతు సంఘ కార్యనిర్వాహక సంఘపు రెండవ సమావేశము 30—5—30 సాయంత్రము 5 ఘంటలకు రాపూరులో రహదారి బంగళాలో జరిగినది. ఏకగ్రీవముగా యీక్రింది అంశములను చర్చించి తీర్మానించిరి:—

అడవుల అభివృద్ధి.

౧. పంచాయితీవారి స్వాధీనమునందున్న అడవులలోని యుపయోగపడు చెట్టుచెట్లు, వాగచెమ్మల నశింపజేసి అడవులను అభివృద్ధిచేయుటకు వలయుధనము పంచాయితీవారికి లేమిచే అడవుల వృద్ధి చాలా మందగానున్నది గాన, కూపులమూలమున వచ్చు ఆదాయము పూర్తిగా పంచాయితీ వారికే, కూపుల అభివృద్ధిగా యివ్వవలసినట్లు గవర్నమెంటువారిని ఈసంఘమువారు కోరుచున్నారు.

౨. నరుకుడు పూర్తియైన కూపులలో 5 సంవత్సరములవరకున్నూ, పశువులను మేతకువదలక యుండు యిప్పటి పద్ధతిని రద్దుపరచి, రెండు సంవత్సరములు మాత్రమే మూతవేసి, మూడవ సంవత్సర ప్రారంభముననే పశువులను మేతకు వదలునట్లు చేయవలయును.

3. ఈతాలూకాలోగల పంచాయితీ అడవులలో పనులుచేయు కిస్తీ, పుల్లరింతరములు, (రేట్లు) చాలా హెచ్చుగానున్నవి. ఈటిపాలములు లేని రయితు తనపశువులను పోషించుకొనుటకు శక్తిలేని కారణముచే విధిలేక, ఇట్టి హెచ్చురేట్లను చెల్లించజాలక చిరకాలమునుండి యితరములకుపైన తన యింటి పశువులలో యేకొద్దివాటికో అనుమతిపొంది మేపుకొనుచున్నారు. కనుక కిస్తును, పుల్లరిరేటును యిప్పటికన్న యీ తాలూకాలోనుండు కడపటి తరమునకు అనగా సంవత్సరము 1-కి రు. 0—1—0 కు మార్చవలసినదిగా యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

వ్యవసాయ ప్రదర్శకుడు.

౪. భూసారము నానాటికీ క్షీణించి పంటలు కొద్దు నీరసమగుటచే వ్యవసాయమనిన రైతు బహు విసుగుకలిగెను. సాగుచేయవలసిన పొలములో యేకొద్దిభాగమో సాగుచేయుచున్నారు. అట్టి భూమి అభివృద్ధి భారము ప్రభుత్వమువారిపైన యున్నది. కాన ప్రభుత్వమువారు చక్కగా యోచించి యీ తాలూకాలో ప్రత్యేక వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరును యేర్పాటు చేయవలసినదిగా కోరుచున్నారు.

౫. కొన్ని గ్రామములలో విలేజి పంచాయితీ ఫారెస్టు పంచాయితీ రెండును వున్నవి. ఇవి రెండును వేరువేరుగా ప్రత్యేక సభ్యులచే నిర్వహింపబడుటచే కొన్ని సమయములయందు కార్యనిర్వాహకములందు రయితులకు ప్రతిబంధకము కలుగుచున్నది. విలేజి పంచాయితీవుండు గ్రామములలో ఫారెస్టు పంచాయితీని తీసివైచి విలేజి పంచాయితీకే సదరు అధికారమును సొదరు చేయించవలసినదిగా గవర్నమెంటువారిని యీసభవారు కోరుచున్నారు.

సైదాపురం డేగపూడి రోడ్డు.

౬. ఈతాలూకాలోవుండు డేగపూడి గ్రామమునుంచి సైదాపురంవరకు బాటను వేయునట్లు తాలూకా బోర్డువారు లోగడ తీర్మానించుకొని యుండియు యింతవరకు అట్టిప్రయత్నములు జరుగకున్నవి. యీమార్గము అబాటనే సైదాపురం తురిమెల్ల మీదుగా కట్టుముడిపల్లె పొక్కలపల్లె గ్రామముల మార్గముగా నెల్లూరు పోవలయును. బాటలో 15-వ మైలువద్దకలసిన యిది మిక్కిలి ప్రయోజనకారిగా నుండుననియు, యెక్కువగు రాకపోకలు జరుగుననియు యీసభవారు అభిప్రాయపడుచున్నారు. యిదివరలో చాటగొట్ల గ్రామముమీదుగా సైదాపురం వరకు ఒక బాటయుండినది సైదాపురగ్రామ ప్రాంతములనుండి నెల్లూరుకు వర్తకము యీబాట మార్గముననే జరుగుచున్నది. సైదాపురంనుండి డేగపూడివరకు బాటయుండవలెనని బోర్డువారు అభిప్రాయపడిన, తురిమెల్ల గ్రామమునుండి ప్రారంభించి రోడ్డును నోటీదానిని నెల్లూరు పోవలయును రోడ్డు 15-వ మైలువరకు వేయునెడల సైదాపుర డేగపూడి రోడ్డు ఎట్టి వుపయోగకారిగా నుండదనియు మరల ప్రారంభించిరోడ్డువేసి ధనవ్యయము చేయుటకన్న మొదటనే బోర్డువారు బాగుగ యోచించి, సైదాపురంనుండి చాటగొట్లకే రోడ్డును వేయవలసినదిగా యీసంఘమువారెల్లరు కోరుచున్నారు.

మలేరియా నివారణము.

౭. రాపూరుతాలూకా మలేరియా జ్వరములకు పునికిపట్టు. అధమము మాసమునకొకసారి నైన యిట్టివ్యాధిచే బాధపడనివారు కనుపట్టరు. ఈతాలూకాలో మరణసంఖ్యకు (అందులో ముఖ్యముగా పొదలకూరు రేంజిలో) కారణములు మలేరియాజ్వరమని వైద్యులు ధృవపరచుచున్నారు. ప్రభుత్వమువారు యిట్టి ప్రజల ఆరోగ్యమును గుర్తించి ఆవ్యాధికి చేదలనైన క్వైనైన్ (quinine) మందును వుచితముగా పంచిపెట్ట యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

విద్యాభివృద్ధి.

౮. విద్యావిషయమున యీజిల్లాలోనుండు అన్ని తాలూకాలకన్న యీ తాలూకా కడు హీనస్థితిలో నున్నది. యీస్థితికి కారణము విద్యాశాఖవారు జాగ్రత్తతీసుకొని విచారణ సల్పకుండుటయే! బోర్డుస్కూల్సు యేకోవకపాటిగా జరుగుచుండినను గ్రాంటుస్కూల్సు తనికీ వుద్యోగి వచ్చినప్పుడు తప్ప మరెప్పుడుగాని ఆగ్రామస్థులకు పనిచేయు ఆయూర పాఠశాలయున్నదా యని తెలుసుకొనుటకు కష్టముగా యుండును. తనికీ వుద్యోగులు ఏకారణము[illegible] ఉపాధ్యాయులకు అనుకూలముగా వ్రాయుట యీ కాలపు ఆచారమై వున్నది. కాబట్టి ఇకపైన విద్యా సంఘమువారు గ్రాంటు పాఠశాలలపై తగుపాటి తనిఖీచర్య తీసుకొననిచే స్వభావ వృద్ధికి రానేరదు యిందుకుగా ప్రతి తాలూకాకును నొక్కొక్క విద్యాకమిటీని యేర్పాటుచేసి యెన్నిక సభ్యులద్వారా పాఠశాలలు తనికీ చేయించిన ఉపాధ్యాయులు యిట్టి దుష్ప్రవర్తనలు మానెదరని యీసభవారు అభిప్రాయపడుచున్నారు.

పెంచెలకోన రస్తా.

౯. అల్లూరుపల్లె పెంచలకోనకు యిప్పుడుండు బాటలో తొమ్మిదోమైలువరకే కంకరపరచి యున్నది. తొమ్మిదో మైలునుండి పెంచెలకోనకు ఏకొద్ది వర్షము కురిసినను ప్రయాణము దుర్భరము. కాన తొమ్మిదవ మైలునుండి పెంచెలకోనవరకు మెటల్ రోడ్డు వేయించవలసినదిగా యీసభవారు వేడుచున్నారు.

దూదిపంట పెంపు.

౧౦. ఈజిల్లాలో దూదిపంటను అభివృద్ధి చేయునట్లును యీవిషయమునుగూర్చి గ్రామ కమిటీల మూలముగా గ్రామస్థులను ప్రోత్సాహపరచి దూదిపంటను వృద్ధిచేసి దేశాభివృద్ధిని కూర్చుటకు ర్కలలో గ్రామకమిటీల నేర్పాటుచేసి అందుమూలముగా రైతును ప్రోత్సాహపరతురని యీ కమిటీవారు అభిప్రాయపడుచున్నారు.

ప్రభుత్వమునకు ప్రాణము రైతగుటచే కష్టనష్టములను గూర్చి యోచించెదు యిట్టి సంస్థలను పోషించుభారము ప్రభుత్వమువారిపైన యున్నపుడు ప్రభుత్వవారు యిట్టి సంస్థలకు కావలసిన ధనసహాయమును[illegible] వారి ధర్మము యిందును గూర్చి పాటు[illegible] విధి శాసనసభ్యులపై యున్నది.

చెనవలవాడ [illegible]య్య శెట్టి.

విజ్ఞాన వాటిక.

డాక్టర్ [illegible] అను శాస్త్రజ్ఞుడు అమెరికా అడవులనుండి 30000 విధముల కృమిజాతుల వాషింగ్టనుకు గొనిపోయినాడు. అందు కొన్ని ప్రాణులను చంపును. కొన్ని వింతవింత శబ్దములను కలుగజేయును. కొన్ని చేపలను చంపును.

§ § §

గత సంవత్సరం అత్యంత వేగమైన పందెములు: సర్ హెన్రీ సిగ్రేవు గంటకు 231 మైళ్లు మోటారును, మోటారుపడవను 91 మైళ్లు తోలినాడు. ఒర్ బార్ అనువాతడు గంటకు 357½ మైళ్లు విమానాన్ని నడిపినాడు. జర్మనీ స్టీమరు బ్రెమన్ అట్లాంటిక్ మహాసముద్రమును 4 దినములా 14 నిమిషములా 30 సెకండ్లలో దాటినది. మరియొక స్టీమరు గంటకు 32 మైళ్లు పోయినది.

§ § §

ఆడవాళ్లలో విక్టర్ బ్రూసుసతి నిలుపు లేకుండా 24 గంటలకాలం గంటకు 89 మైళ్లవంతున మోటారును తోలినది. ఇద్దరు యింగ్లీషుపడుచులు ఒక మోటారులో ప్రపంచాన్ని చుట్టిరి. మాక్సి కాస్టీ అను ఫ్రాంసుకన్య 26 గంటలా 46 నిమిషములలో విమానములో పైన నిలిచియుండినది.

§ § §

కెల్‌ఫోర్డుస్మిత్ ఇంగ్లండునుండి యిండియాకు వచ్చి మరల ఇంగ్లండుకు 7½ దినములలో విమాన ప్రయాణముగావించి రికార్డును నెలకొల్పినది.

§ § §

అమెరికాలో థామస్ ఎడిసన్ అను వాతడు గోల్డెన్‌రాడ్ అను ఒక విధమైన మొక్కనుండి రబ్బరుతీయుటకు కనిపెట్టినాడు.

§ § §

ఒక స్టీమరులో ఉండిన నల్లపిల్లి భయముచేత తెల్లదయిపోయినది. ఇట్లు జంతువులు భయము కలిగిన అనుభవములనుబట్టి రంగుల మార్పుచెందునని ఒక శాస్త్రజ్ఞుడు తెలుపుచున్నాడు. నరముల బలహీనతవల్లగూడ ఇట్లు జరుగునట.

§ § §

కాడ్ అను ఒక సామాన్యజాతిచేప ఒకసరి 350000 గ్రుడ్లను పెట్టును.

§ § §

కొన్ని విచిత్రమైన చేపలుగలవు. బెరక్డా తీరమున కొన్ని క్రొత్తజాతులు గాన్పించినవి. కొన్ని చేపలకు నడుముమీద కండ్లుగలవు. కొన్ని పొట్టమీద వెలుతురునిచ్చు గుల్లలున్నవి. కొన్నిటికి ఆహారపంచులు బయటకు వ్రేలాడుచుండును. కొన్నిటికి దేహమంతా నోరు. కొన్నిటికి దేహమంత పొట్టగలదు. కొన్ని గాలమూరను కాంతికిరణముల ప్రసరింపజేయును. కొన్ని ఒక్కటియగు ఒకగా లోపల 500 చిన్నచేపలను మ్రింగగలవు.

§ † §

ఇంగ్లండులో హేటక్ అను తోటమాలి గత సంవత్సరము తోట ప్రదర్శనములలో 101 బహుమతులను పొందినాడు. గత 10 ఏండ్లలో 1000 బహుమానముల పొందినాడు. ఇతడు రైతే పనివాడు.

* * *

1928 లో బ్రిటీషు దీవులలో 11588000 హండ్రెడ్‌వెయిట్ల తూకంగల చేపలబడి తీరంతో 14000000 పౌనులకు అమ్మబడినవి. 1929 లో 12324000 హం. పట్టుబడినవి. 5000000 పౌనులకు అమ్మబడినవి.

* * *

ధూమంచేలమునకు దీనిమూలమునసే రోగవిమోచనము కలదు. శరీరములోనికి ద్రావక ఎక్కించనక్కరలేదు.
నిమిషమునకే గొప్పగుణము. ఇంతవరకు యిట్టి ఔషధరాజములేదు.

పూసీ—(ఆంధ్రులకు)—పూసీ

మరణాసన్నరోగిని రూఢిగా జీవింపజేయును పూసీ.

5 తులములకు తక్కువ పంపుటకు వీలులేదు

ఇంజక్షన్ లేహ్యం. (రిజిష్టర్డు.)

60 సంవత్సరములలో పుత్రికి గర్భోత్పత్తి కలుగును. పూసీ

40 దినములకు సరిపడు 5 తు॥ డబ్బీ రూ 40—0—0.

ఎట్టి రోగము రొట్టికష్టదశలోనున్నను చెప్పవగు శక్తినిచ్చు రోగములనుమాపి, తరతములనిల్పునట్టి ఘనౌషధము. ప్రపంచములో యిట్టి మహోత్కృష్ట ఔషధ మెవరిచేతను తయారుచేయబడి యుండలేదు. పటాటోప ప్రకటనలనుగాంచి మోసపోయినవారు దివ్యౌషధముల తృణీకరించుటవల్ల గొప్పచిక్కుల పొందెదరు. కష్టరోగములు, క్షయ, క్రిములు, సవాయి, సెగవాద్యములు, మూర్ఛ, పిచ్చి, చెవుడు, మశూచికములు, వాటి అంతర్భేదములు, గ్రుడ్డి, నపుంసకత్వము, రోగములు చెప్పినట్లు నివారణచెందును. గ్యారంటీ, వేలకువేలు వ్యయపరచి నూతనముగా తయారుచేయబడినది. నవివమున కొంపారి రోగిని మంచిస్థితిలోనికి తెచ్చును. లూచీగా ఒక్క మోతాదుకే మంచిగుణము. జర్మనీ, జపాను, ఇంగ్లండు, అమెరికా, యిటలీ, టర్కీ, గ్రీసు, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, ఆఫ్రికా ఇతర మహాదేశములందున్న వైద్యులు దీని నిర్మాణ రహస్య మెరుగరు. ఆంధ్ర మండలమున మరామాచ్చరిసే తయారుచేయబడినది. దీనికి వేరే యోజమన్యము. దీని గొప్పశక్తికి మేము మిక్కిలి గర్వించుచున్నాము. ఈ ధము మూలమున మీరోగము కుదరనిచో మీసొమ్ము మీకు నిరాక్షేపణగా తిరిగి పంపివేయుదము. వివరములకు అ౦0—2—0 లు స్టాంపును, కేటలాగునకు 1—0—0 న్ని పంపించవలెను. ఆర్డరులో నాము సొమ్మున్నా రోగియొక్క ఫోటో పటమును, పంపించవలెను. ఆళ్లేదలు ఏజన్సీయుదని వ్రాయుచున్నారు. వారిక్రింద నిబంధనలు గమనించవలెను. మదరాసు రాజధానిలోవారు రు 300 లును, యితర రాజధానులవారు రు 500 లును ధరావతు చెల్లింపవలెను. వీరికి ఏజన్సీ లీయబడును. ఇంకను ఏజన్సీ వివరములు వలయువారు రు 0—8—0 లు స్టాంపుల నిల్లలను పంపించవలెను.

విద్యుచ్ఛక్తి కిరణములు యిందు నూతనముగా మిళితము జేయబడియున్నవి. చర్మమూడుటలు, కంటి, వంకరచేరు పోయిన ముక్కు, పెదవల కచ్చుటలు శ్రేష్ఠమగీమీద జరిగితీరును.

ది జర్మన్ ఇంజెక్షన్ లేహ్య మానుఫేక్చరింగు కంపెని, (రిజిష్టర్డు.)

వృద్ధగౌతమి, గాడిలంక, ముమ్మిడివరంపోస్టు. (ఈస్టు గోదావరిజిల్లా.

(మ.రా) 5 తులములకు తక్కువపంపబడదు

సంపాదకుడు ప్రకాశకుడు, వెల్లూరు వెంకటరామానారాయుడు. శారదా ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది తెల్లూరు.